సిద్దిపేట సంగారెడ్డి మెదక్

శనివారం 4 అక్టోబర్ 2025 పేజీలు : 10




## పేటలో ఘనంగా ఆయుధాల ఊరేగింపు


3



# తీవ్రమైన పోటీ

### ఎత్తుకు పైఎత్తు.. పార్టీల కసరత్తు!

### మెదక్ జడ్పీ పీఠం అందరికీ అవకాశం




**సంగారెడ్డి**

మెదక్ జిల్లా ప్రజాపరిషత్ అధ్యక్షపీఠం జనరల్ కావడంతో, కైవసం చేసుకునేందుకు ప్రధాన పార్టీలు ఎత్తుకు పై ఎత్తులు వేస్తున్నాయి. ఎంతైనా వ్యయం చేసేందుకు కొందరు నేతలు సిద్ధంగా ఉన్నట్లు ప్రకటిస్తున్నారు. ముఖ్యంగా ప్రధాన పార్టీల్లోని ఓసీ కేటగిరీ అభ్యర్థులు రిజర్వేషన్ అనుకూలించిన మండలాల నుంచి పోటీకి సమాయత్తమవుతున్నారు. జిల్లాలో మొత్తం 21 జడ్పీటీసీ స్థానాలకు 3 స్థానాలు అన్‌రిజర్వ్‌డ్(జనరల్), మరో మూడు స్థానాలు మహిళలకు రిజర్వ్ అయ్యాయి. జనరల్‌కు కేటాయించిన కొల్చారం, రామాయంపేట, తూప్రాన్ జడ్పీటీసీ స్థానాల్లో టికెట్ల కోసం తీవ్రమైన పోటీ నెలకొంది. ఒక్కో స్థానం నుంచి కాంగ్రెస్, భారాస నుంచి ఐదు నుంచి పది మంది అభ్యర్థులు ఆయా పార్టీ టికెట్ల కోసం నేతల చుట్టూ తిరుగుతున్నారు. జనరల్ కేటగిరీలో ఓసీ అభ్యర్థులే కాకుండా ఎస్సీ, ఎస్టీ, బీసీ సామాజిక వర్గాల

2



# వాహన సవారీకి సై..

**మెదక్**

జీఎస్టీ తగ్గింపు నేపథ్యంలో జిల్లాలో పేద, మధ్య తరగతి కుటుంబాలు ఎక్కువ శాతం వాహనాలు కొంటున్నారని నిర్వాహకులు చెబుతున్నారు. వివిధ రకాల వస్తువులపై జీఎస్టీని (వస్తుసేవల పన్ను) నాలుగు నుంచి రెండు శ్లాబులకు కుదించిన విషయం తెలిసిందే. ఈ పరిణామం వాహన రంగానికి కలిసొచ్చింది. ద్విచక్ర వాహన (350 సీసీ లోపు) కొనుగోళ్లపై 28- 18 శాతం జీఎస్టీ తగ్గించారు. తగ్గిన ధరలు గతనెల 22 నుంచి అమలులోకి వచ్చాయి. దీంతో జిల్లాలోని వాహన షోరూమ్‌లలో కొనుగోళ్లు పుంజుకున్నాయి. జిల్లాలో ద్విచక్ర వాహనాల షోరూంలు, డీలర్‌షిప్‌లు 15, కారు షోరూంలు 8 కొనసాగుతున్నాయి.

2

# నవీన్ గుప్త ఆధ్వర్యంలో శివ్వంపేట లో వైభవంగా దసరా సంబరాలు

రావణ దహనం తిలకించడానికి పెద్ద ఎత్తున తరలి వచ్చిన భక్తులు

**శివ్వంపేట ప్రజాజ్యోతి అక్టోబరు 03:** మెదక్ జిల్లా శివ్వంపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత.మాజీ సర్పంచ్ పులిమామిడి ప్రవంతి నవీన్ గుప్త ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు,గురువారం నాడు సాయంత్రం పులిమామిడి నవీన్ గుప్త ఆహ్వానం మేరకు పెద్ద ఎత్తున గ్రామస్తులతోపాటు చుట్టుపక్కల గ్రామాల పెద్దలు యువకులు మహిళామణులు తరలివచ్చి రావణ దహనం కార్యక్రమం తో పాటు ఆడపడుచులు యువతులు రాత్రి వరకు బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు.దసరా సంబరాలు పురస్కరించుకొని ప్రవంతి నవీన్ గుప్తా,గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు సహకారం తీసుకొని దసరా పండుగ తో పాటు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు,శివ్వంపేట గ్రామస్తులు కోరిక మేరకు ప్రతి సంవత్సరం శివ్వంపేట మండల కేంద్రంలో ఆనంద ఉత్సవాల మధ్య బతుకమ్మ సంబరాలు దసరా వేడుకలను ఘనంగా జరుపుకుంటున్న విషయం స్థానికులు అందరికీ తెలిసిందే.ఈ దసరా బతుకమ్మ సంబరాలు జరుపుకోవడంపై శివ్వంపేట మండల కేంద్రం ప్రజలతోపాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కూడా ప్రవంతి నవీన్ గుప్తాను సన్మానం చేయడం జరిగింది.కుల మతాలకతీతంగా బతుకమ్మతోపాటు దసరా పండుగ వేడుకల సంబరాలను ప్రతిఏటా నిర్వహిస్తున్న విషయం అందరికీ తెలిసిందే.బతుకమ్మ దసరా సంబరాల సందర్భంగా మండలానికి చెందిన ఆయా గ్రామ ప్రజలు నవీన్ గుప్తాను కలిసేందుకు పెద్ద ఎత్తున తరలి రావడం జరిగింది, ప్రవంతి నవీన్ గుప్తా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పండుగ వేడుకలకు కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నేతలను కూడా ఆయన ప్రముఖంగా ఆహ్వానించడం జరిగింది.




## వాహన సవారీకి సై..

జిల్లాలో సగటున ఒక్కో ద్విచక్ర వాహనం రూ.65 వేలు మొదలు రూ.2 లక్షల వరకు పలుకుతుండగా, బీమా, జీవితకాలం, జీఎస్టీ తగ్గి ఒక్కో వాహనంపై రూ.5వేల నుంచి రూ.16 వేల వరకు ఆదా అవుతోంది. నెలకు సగటున 220 వరకు విక్రయాలు జరుగుతుండగా, గత కొద్దిరోజులుగా రెట్టింపు వైపు దూసుకెళ్తున్నాయి. దసరా నేపథ్యంలో దుకాణాల వద్ద సందడి నెలకొనగా, ఈనెల 20న దీపావళి పండుగ వరకు తీసుకునేందుకు బుకింగ్‌లు చేసుకుంటున్నారు.

**కార్లపై ఆసక్తి**

ఎగువ మధ్య తరగతి మొదలు సంపన్నుల వరకు కార్లు కొనుగోలుపై ఆసక్తి చూపుతున్నారు. జిల్లాలో కంపెనీ, మోడల్ ఆధారంగా రూ.5 లక్షలు మొదలు రూ.20 లక్షల వరకు ధరల్లో అందుబాటులో ఉన్నాయి. మారిన పన్నుతో రూ.40 వేలు మొదలు రూ.2 లక్షల వరకు తగ్గి రావడంతో పలువురు కొనుగోలుకు ముందుకు వస్తున్నారు. ప్రతి నెలా 30 వరకు కొనుగోలు జరుగుతుండగా, ప్రస్తుతం ఈ సంఖ్య రెట్టింపు కానుందని నిర్వాహకులు పేర్కొంటున్నారు.

**క్రమంగా పెరుగుతూ..**

జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో సందడి క్రమంగా పెరుగుతోంది. గతంతో పోల్చితే రిజిస్ట్రేషన్లు, కొనుగోళ్ల మధ్య వ్యత్యాసం స్పష్టమవుతోంది. వాహనం కొనుగోలు చేసిన 30 రోజుల్లో రిజిస్ట్రేషన్ చేసుకునే సదుపాయమే అందుకు కారణం. ఆర్టీవో కార్యాలయం పరిధిలో సదరు ప్రక్రియ చేయాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో నెల వ్యవధిలో ముహూర్తం, అనువైన రోజును చూసుకుంటున్నారు.

## తీవ్రమైన పోటీ

నుంచి పురుషులే కాకుండా మహిళలు సైతం ఆ పీఠాన్ని అధిరోహించే అవకాశం ఉంటుంది. ఏదేని సామాజిక వర్గానికి రిజర్వ్ చేస్తే కేవలం ఆయా సామాజిక వర్గాలకు రిజర్వ్ చేసిన స్థానాల నుంచి గెలుపొందిన అభ్యర్థులు మాత్రమే పదవిని దక్కించుకునేందుకు అర్హులు. ప్రస్తుతం జనరల్‌గా రిజర్వేషన్ కేటాయించడంతో అందరికీ అవకాశం ఉంటుంది. జిల్లా పరిధిలోని 21 జిల్లా ప్రాదేశిక నియోజకవర్గాల్లో 10 స్థానాలను మహిళలకు రిజర్వ్ చేశారు.

**ఐదు నియోజకవర్గాల పరిధి**


జిల్లా పరిధిలో మెదక్, నర్సాపూర్ నియోజకవర్గాలు పూర్తిగా ఉండగా, గజ్వేల్ నియోజకవర్గానికి చెందిన తూప్రాన్, మనోహరాబాద్, దుబ్బాకకు చెందిన నార్సింగి, చేగుంట మండలాలున్నాయి. ఇదే విధంగా అందోలు పరిధి టేక్మాల్, రేగోడ్, అల్లాదుర్గంలతోపాటు నారాయణఖేడ్ నియోజకవర్గానికి పెద్దశంకరంపేట మండలాలున్నాయి. మెదక్, అందోలు, నారాయణఖేడ్ నియోజకవర్గాలకు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తుండగా, నర్సాపూర్, గజ్వేల్, దుబ్బాక నియోజకవర్గాలకు భారాస ఎమ్మెల్యేలు ఉన్నారు.

**తీవ్రమైన పోటీ**

అధికార కాంగ్రెస్, భారాసలతో పాటు భాజపా స్థానిక ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి. ఈ నేపథ్యంలో జడ్పీటీసీ స్థానాల్లో బలమైన అభ్యర్థులను పోటీలో దింపేందుకు వ్యూహాలను సిద్ధం చేస్తున్నాయి. సర్వే ప్రాతిపదికన అభ్యర్థులను నిర్ణయిస్తామని ఉమ్మడి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి కాంగ్రెస్ నేతల సమావేశంలో వెల్లడించినట్లు సమాచారం. భారాస అభ్యర్థుల ఎంపికలో మాజీ మంత్రి హరీశ్‌రావు కీలకపాత్ర పోషించనున్నారని సీనియర్ నాయకులు పేర్కొంటున్నారు. భాజపా అభ్యర్థులను ఎంపీ రఘునందన్‌రావు నిర్ణయించనున్నట్లు తెలుస్తోంది.

## దసరా పండుగ పూట విషాదం

**ఈతకు వెళ్లి వ్యక్తి మృతి.**



**అల్లాదుర్గం..అక్టోబర్ 03( ప్రజాజ్యోతి)** దసరా పండుగ సందర్భంగా ఈతకు వెళ్లి వ్యక్తి మృతి చెందిన సంఘటన అల్లాదుర్గం మండల పరిధిలోని చిల్వర్ గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికుల, కుటుంబీకుల కథనం ప్రకారం చిల్వర్ గ్రామానికి చెందిన మాడబోయిన యాదయ్య ( 36) జీవన ఉపాధి కోసం హైదరాబాదులో నివసిస్తున్నాడు. దసరా పండుగ సంబరాల కోసం తన సొంత గ్రామమైన చిల్వర్ కు రాగ పిల్లలు కుటుంబంతో కలిసి ఈతకు వెళ్లి మండల పరిధిలోని మందాపూర్ గ్రామ శివారులో ఉన్న చిన్నాయి కుంట చెరువుకు వెళ్లాడు. ఈ సందర్భంగాచెరువు లో ఈత కొడుతుండగా తామెర తీగలు లో అతడు చిక్కుకోవడంతో ప్రమాదవశాత్తు నీట మునిగి మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న గ్రామస్తులు, పోలీసులకు సమాచారం అందించగా గజ ఈతగాళ్ల సాయంతో మృతదేహాన్ని వెలికి తీశారు. దసరా పండుగ కోసం వచ్చి మృతి చెందడంతో సొంత గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శంకర్ తెలిపారు.

## మంత్రి దామోదర రాజనర్సింహకు శుభాకాంక్షల వెల్లువ



**అందోలు, అక్టోబర్ 03 (ప్రజా జ్యోతి):** ooooooooooదసరా పండగను పురస్కరించుకొని శుక్రవారం దామోదర్ రాజనర్సింహ కు కాంగ్రెస్ నాయకుల నుండి శుభాకాంక్షలు వెలువలా వెలుపడ్డాయి. ఈ సందర్భంగా సంగారెడ్డి లోని మంత్రి స్వగృహంలో జోగిపేట కాంగ్రెస్ నాయకులు మాజీ కౌన్సిలర్ సురేందర్ గౌడ్, ప్రదీప్ గౌడ్, మాజీ వైస్ చైర్మన్ ప్రవీణ్, ఆత్మ కమిటీ మెంబర్ చిట్యాల మధు, మాజీ కౌన్సిలర్ శరత్ బాబు, నాయకులు గుర్రపు కృష్ణ, కొశికె రాజశేఖర్, బేగరి అనిల్, ఆకుల నందు, తదితరులు మంత్రిని కలిసి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.

## కేంద్రీయ విద్యాలయం వనపర్తి జిల్లాకు మంజూరు

**ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలిపిన వనపర్తి జిల్లా బిజెపి నాయకుడు ఉండే కోటి అంజి**

**వనపర్తి :** వనపర్తి జిల్లా కేంద్రానికి పేదింటి విద్యార్థిని విద్యార్థులు ఫీజులు కట్టలేక ఆర్థిక భారాలు మోయలేక ఇబ్బంది పడుతున్న తల్లిదండ్రులకు సెంట్రల్ సిలబస్ ఉన్నత చదువులు చదివి గొప్ప గొప్ప ఉద్యోగాలు పొందడానికి కేంద్రీయ విశ్వవిద్యాలయం వనపర్తి పట్టణానికి కేంద్రీయ విశ్వవిద్యాలయం మంజూరు చేసినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారికి కృషి చేసిన పోతుగంటి

# పేటలో ఘనంగా ఆయుధాల ఊరేగింపు



పూజలో తుపాకుల వంశీయుల ఆయుధాలు
పాల్గొన్న పుర ప్రముఖులు

**అందోలు, అక్టోబరు 03 (ప్రజా జ్యోతి):** జోగిపేటలో దసరా పండగ సందర్భంగా ఆయుధ పూజ ఘనంగా నిర్వహించారు. విజయదశమిని పురస్కరించుకొని పండగ సందర్భంగా నిర్వహించే ఆయుధ పూజకు ఆనవాయితీ ప్రకారం తుపాకుల వంశీయుల ఆయుధాలను పట్టణంలో ఊరేగింపుగా తీసుకువెళ్లి ఆలయం వద్ద పూజలు నిర్వహించారు. శ్రీ రాజా రాజేశ్వరి ఆలయం వద్ద జమ్మి



చెట్టుకు షమీ పూజ నిర్వహించారు. శమీ పూజ కార్యక్రమంలో పుర ప్రముఖులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అక్కడి నుండి ఆయుధాలు ఊరేగింపు మధ్యరంగం మీదుగా కొనసాగింది. ఆయుధాలను చేత పట్టుకొని గౌనిచౌరస్తా, పోచమ్మగుడి, హనుమాన్ టెంపుల్, జోగినాద ఆలయం వరకు ఈ యాత్ర కొనసాగింది. అనంతరం జోడి లింగాల స్వామి అయిన శ్రీ జోగినాథ ఆలయంలో ఆయుధాలకు ప్రత్యేక ఈ కార్యక్రమంలో జోగిపేట పుర ప్రముఖులు, రాజకీయ నాయకులు, యువకులు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా అమ్మవారి శోభయాత్ర



-ప్రత్యేక పల్లకిలో అమ్మ వారి ఊరేగింపు
-చిరుతల ఆటతో అలరించిన చిన్నారులు
-అమ్మవారి చీరల వేలం పాట, లక్కీ డ్రా లకు భారీ స్పందన
-అడుగడుగునా అమ్మ వారికి మంగళ హారతులు
-భారీ సంఖ్యలో పాల్గొన్న భక్తాదులు
-ఘనంగా ముగిసిన దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు

**అందోలు, అక్టోబర్03 (ప్రజా జ్యోతి):** దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం జరిగిన అమ్మవారి శోభయాత్ర కన్నుల పండుగగా జరిగింది. అందోలు మండలం కన్సాన్ పల్లి దుర్గామాత ఆలయంలో కొలువైన అమ్మవారు నవరాత్రుల్లో ఘనంగా పూజలు అందుకొని భక్తుల కొంగుబంగారమై అలరారింది. నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా శుక్రవారం ఆలయంలోని ఉత్సవ మూర్తిని పూజారి ఆనంద్ శర్మ శోభాయమానంగా అలంకరించగా 'మణికంఠ డెకరేషన్స్' ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పల్లకిలో అమ్మ ఊరేగింపు కొనసాగింది. 'యోగీ సౌండ్స్' డిజేలో మోగిన



అమ్మవారి పాటలు అందరినీ అలరించాయి. చిరుతల పాటలకు చిన్నారులు వేసిన స్టెప్పులు ఎంతగానో ఆకట్టుకున్నాయి. మహిళా మణులు కోలాటం ఆడుతుండగా గ్రామస్తులంతా ఆసక్తిగా తిలకించారు. నవరాత్రుల సందర్భంగా అమ్మవారికి అలంకరించిన చీరల వేలం పాట, లక్కీ డ్రా లకు భారీ స్పందన వచ్చింది. అమ్మవారి చీరలను దక్కించుకోవడానికి భక్తులు వేలంపాటలో పోటీపడ్డారు. ఊరేగింపు సందర్భంగా గ్రామస్తులు అమ్మవారికి అడుగడుగునా మంగళహార లోతులతో స్వాగతం పలికారు. భారీగా తరలివచ్చిన జన సందోహంతో గ్రామంలో ఊరేగింపు సంబరాలు అంబరాన్ని అంటాయి. సాయంత్రం మొదలైన శోభయాత్ర అర్ధరాత్రి వరకు కొనసాగుతుందని, దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుపుకోవడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కమిటీ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఖాజాపూర్ గ్రామంలో మంచి నీటి కొరత

ట్యాంకర్లతో అందించిన సరి పడని మంచి నీరు
మంచి నీటి కొరతతో గ్రామస్థులకు తప్పని ఇక్కట్లు
పంట పొలాల్లో నుండి మోసుకోవాల్సిన పరిస్థితి
గ్రామ పంచాయితీ బోర్లకు పట్టించుకోని అధికారులు

**సిర్గాపూర్ అక్టోబర్ 03(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని ఖాజాపూర్ గ్రామంలో మంచి నీటి కొరత అధికంగా ఏర్పడింది. గత వారం రోజుల నుండి ఇబ్బంది ఎదుర్కొంటున్న గ్రామస్థులు. మిషన్ భగీరథ, గ్రామ పంచాయితీ బోర్లు పని చెయ్యక ఎక్కడో పంట పొలాల బోర్ల నుంచి మోసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని గ్రామస్థులు వాపోయారు. ట్రాక్టర్, మోటార్ సైకిళ్ళు, బురదల్లో నుండి మోసుకోవాల్సి



వస్తుందని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు పంచాయతీ కార్యదర్శి వెంకటేశం మాట్లాడుతూ...సాధ్యమైనంత వరకు ట్యాంకర్ల సహాయంతో గ్రామంలో నీరు అందిస్తున్నామని అన్నారు. వెంటనే అధికారులు స్పందించి బోర్ మోటార్లు రిపేర్లకు, నీటి సమస్య తీర్చేందుకు స్పందించి నిధులను కేటాయించాలని కార్యదర్శి వెంకటేష్ కోరారు.

## ఎమ్మెల్యేను కలిసిన ప్రజా ప్రతినిధులు



**కొల్చారం (ప్రజాజ్యోతి) అక్టోబర్ 03:** మండల వ్యాప్తంగా తాజా మాజీ ప్రజా ప్రతినిధులు నర్సాపూర్ ఎమ్మెల్యే కలిసి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దుర్గాదేవి ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో తులతూగాలని ప్రతి ఒక్కరికి విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల తాజా మాజీ ప్రజా ప్రతినిధులతో పాటు కొల్చారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఉమా రాజా గౌడ్, సహకార సంఘం చైర్మన్ మనోహర్, ఉప సర్పంచ్ చౌరిగారి చిన్న రాములు, ఎండుగుల కృష్ణ, నింగోల చెన్నయ్య, పట్లోల నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా దుర్గామాత శోభాయాత్ర



**అల్లాదుర్గం అక్టోబర్ 03 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం మండల కేంద్రంలో దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సిలాంకోట దొడ్డి సమీపంలో ఏర్పాటుచేసిన దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు శిలాంగ్ కోట ప్రవీణ్ శర్మ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో వైభవంగా తొమ్మిది రోజులు పూజలు ఘనంగా నిర్వహించారు. చివరి రోజు శుక్రవారం సాయంత్రం పురవీధుల గుండా ఆటపాటలతో శోభాయాత్ర అత్యంత వైభవంగా నిర్వహించారు అనంతరం చెరువులో నిమజ్జనం చేశారు.

## మాజీ ఎంఎల్ఏ క్రాంతి ని కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ శ్రేణులు



**అందోలు, అక్టోబర్03 (ప్రజా జ్యోతి):** దసర పండుగ సంధర్భంగా మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ ను బిఆర్ఎస్ శ్రేణులు శుక్రవారం కలిసి దసర అలయ్ బలయ్ తీసుకొని పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. మాజీ ఏఎంసి చైర్మన్ డి బి నాగభూషణం, బిఆర్ఎస్ నాయకులు చాపల వెంకటేశం, యం. విజయ్ కుమార్, ఖాజా పాషా, నర్సింలు క్రాంతికి విజయ దశమి శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా 5వ తేది ఆదివారం వట్పల్లి లోని గురు కృప ఫంక్షన్ హాల్ లో జరిగే 'దసరా అలయ్ బలయ్' కార్యక్రమాన్ని విజయవంతం చెయడానికి కృషి చేయాలన్నారు. మాజీ మంత్రి వర్యులు హరీష్ రావు ముఖ్య అతిథిగా పాల్గొనే ఈ దసర అలయ్ బలయ్ వేడుకలలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరు పాల్గొనే విదంగా చూడాలని సూచించారు.